# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 03 | 03.09.2025 | బుధవారం | పేజీలు : 02




## ప్రజల ఫిర్యాదులపై స్పందించాలి

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

2లో..



# అనుకున్నదే..

- బీఆర్ఎస్ నుంచి కవిత సస్పెండ్!
- అధిష్ఠానం కవిత తొలగింపుపై అధికారిక ప్రకటన
- తన తండ్రికి ఇద్దరు రావులు నష్టం చేస్తున్నారని ఆరోపణ
- రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా కవిత అంశం..!

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ బ్యూరో:**

అందరూ ఊహించినట్లే బీఆర్ఎస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ కవితకు షాకిచ్చింది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. కవిత ఇటీవలకాలంలో ప్రవర్తిస్తున్న తీరుతెన్నులు, కొనసాగిస్తున్న పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం కలిగించే రీతిలో ఉన్నందున అధిష్ఠానం ఈ విషయాన్నీ తీవ్రంగా పరిగణిస్తున్నది. నేపథ్యంలోనే కవితను తక్షణం పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ పార్టీ అధ్యక్షులు కే. చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారు అని ప్రకటనలో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే కాళేశ్వరం కేసులో రాష్ట్ర ప్రభుత్వం సీబీఐ ఎంక్వయిరీ వేయడంపై నిన్న కవిత మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ కు మరక అంటించడంలో హరీష్ రావు, సంతోష్ అవినీతే ప్రధాన కారణమని ఆరోపించారు. రావుల అవినీతి వల్లే నా తండ్రి కేసీఆర్ చిక్కుకున్నారని అన్నారు. వీరిద్దరి వెనుక ఉండి కుట్రలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. కేసీఆర్ పై అభాండాలు వేయడం.. కాళేశ్వరం బూచి చూపి సీబీఐ విచారణకు ప్రయత్నించడం చూసి ఆవేదన చెందుతున్నానని తెలిపారు. ఈ అంశం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా చర్చనీయాంశంగా మారింది.




## కేసీఆర్‌పై సీబీఐ కేసు అన్యాయం

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## వైఎస్సార్ సేవలు మరువలేం..

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలు మరువలేవని బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ పేర్కొన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని పురస్కరించుకొని పాలకుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తీగారం గ్రామంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగని కుమార్ స్వామి కాంగ్రెస్ నాయకులు వేడుకలను నిర్వహించారు. వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన మహానేత వైఎస్సార్, రైతు బంధు, పేదల పాలిట దేవుడు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ఆయన కోట్లాది ప్రజల జీవితాలను మార్చారు. అలాంటి ప్రజానాయకుడిని స్మరించుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ధర్మమని పేర్కొన్నారు. వైఎస్సార్ అందించిన సేవలు ఎప్పటికీ మరవలేనివి అన్నారు.





## ఖైరతాబాద్ వినాయకుడి శోభాయాత్రకు అమిత్ షా!

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** సెప్టెంబర్ 6న హైదరాబాద్ కు కేంద్రమంత్రి అమిత్ షా రానున్నారు. ఐటీసీ కాకతీయ హోటల్లో బీజేపీ ముఖ్యనేతలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. పార్టీ మరింత పటిష్టతపై నాయకులకు దిశా నిర్దేశం చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు ఎంజే మార్కెట్ ప్రాంతంలో చారిత్రాత్మక ఖైరతాబాద్ వినాయకుడి నిమజ్జన శోభాయాత్రలో అమిత్ షా పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

# మహబూబాబాద్‌లో మెడికల్, నర్సింగ్ కాలేజీ ప్రారంభం

**పాలకుర్తి వాణి, మహబూభా బాద్ :** మహబూబాబాద్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈరోజు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జనగాం ఎమ్మెల్యే పల్ళ రాజేశ్వర్ రెడ్డి, జనగాం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి, జనగాం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.



## యూరియా కొరతపై ఎర్రబెల్లితో రైతుల గోడు!

**అధికారులతో మాట్లాడిన దయాకర్ రావు**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** యూరియా కొరతపై రైతుల గోస విని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వెంటనే స్పందించారు. పాలకుర్తి మండలం కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రంలోకి వెళ్లి రైతుల దీన స్థితి కి చలించారు. కలెక్టర్, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రైతుల బాధలు తెలియజేశారు. తక్షణమే యూరియా ఇవ్వాలని కోరారు.ఎర్రబెల్లి మాట్లాడుతూ.. రైతులు గత కొన్ని రోజులుగా పొద్దున్నుండి తిండి తిప్పలు లేక ఎరువుల కోసం ఎదురు చూస్తున్నరని వాపోయారు. ఒక బస్తా ఇచ్చి మభ్య పెడుతున్నారు అని తెలిపారు.

### కేసీఆర్‌పై సీబీఐ కేసు అన్యాయం

**పాలకుర్తి వాణి, దేవరుప్పుల, తొర్రూరు :** మాజీ సీఎం కేసీఆర్ పై సీబీఐ అక్రమ కేసును ఖండిస్తూ దేవరుప్పుల చౌరస్తా, తొర్రూర్ లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం నల్ల బ్యాడ్జిలు ధరించి, ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కాళేశ్వరం పైన కాలయాపన చేసి మొత్తం గోదావరి జలాలను ఆంధ్ర కి తీసుకెళ్లే కుట్ర జరుగుతుందని అన్నారు.కాళేశ్వరాన్ని సిబిఐ కి అప్పజెప్పడం అంటే ఈ ప్రాజెక్టును ఎండబెట్టడమే అని పేర్కొన్నారు.




## నేడు తీజ్ నిమజ్జనోత్సవం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్ :** పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్: తెలంగాణ రాష్ట్ర తీజ్ నవరాత్రి ముగింపు ఉత్సవాలలో భాగంగా పాలకుర్తి మండల కేంద్రంగా నేడు తీజ్ నిమజ్జనోత్సవాన్ని నిర్వహిస్తున్నామని బంజారా నేతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి బంజారా ఫోక్ సింగర్ మంగ్లీ, కళాశ్రీ Dr.భిక్షు నాయక్ ఇంటర్నేషనల్ ఫోక్స్ సింగర్లచే కళాబృందం ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఆటపాటలు కోలాటాలా కోలహలం, బంజారాల వేసాధారణ బృందాలచే ప్రత్యేక నృత్య ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు మహేందర్ నాయక్, వెంకట్ నాయక్, నాగరాజు నాయక్ తెలిపారు. బంజారా ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువజన నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.






## జంక్షన్ మరమ్మతు పనుల పరిశీలన

పాలకుర్తి వాణి, హనుమకొండ: ప్రజా రవాణాకు ఇబ్బంది లేకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ములుగు రోడ్డులో వర్షాలతో ఇటీవల ఏర్పడిన గుంతలు, దెబ్బతిన్న రహదారులపై శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అనవసరమైన ఇబ్బందులు కలగకుండా, రహదారి మరమ్మతులను వేగంగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రావు, టీపీసీసీ మెంబెర్ బత్తిని శ్రీనివాస్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయ సురేందర్, మాజీ కార్పొరేటర్ అబూబకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబేద్కర్ రాజు, రెడ్ క్రాస్ సభ్యులు బిల్లా రమణ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంగీత్, రాజు, కమల్, వరుణ్, రాకేష్, పాల్గొన్నారు.



## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మేడిద ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి మండల బిసి బాయ్స్ హాస్టల్ లో పిల్లలకి దోమతెరలు అందించారు. అనంతరం పిల్లలతో కేక్ కటింగ్ చేసి పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుల సైదులు, మాడరాజు అశోక్, బండి ప్రశాంత్, భూక్య బాలునాయక్, కళ్యాణ్, పూజారి సాయికిరణ్, మారోజు సాయి, వడ్లకొండ శ్రావణ్, సోమ సాయి, గుండె మనోజ్, మహేష్ పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

పాలకుర్తి వాణి, వరంగల్ : ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ వర్ధన్నపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో మంగళవారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగ.. సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



The imprint line should be printed legibly as Printed by Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, printed at and published at 4 109/3, palakurthy, Jangaon district editor DHEERAVATH SREENU NAIK.